ప్రజాశక్తి

శనివారం 11 అక్టోబర్ 2025 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా





పోస్టర్ ఆవిష్కరణలో మంత్రి సత్యకుమార్, కలెక్టర్ లక్ష్మీశ, డాక్టర్ ఇండ్ల, డాక్టర్ రాధిక, సుహాసిని

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి

## మంత్రి సత్యకుమార్ యాదవ్

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** మానసికంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సమష్టిగా కషిచేద్దామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కె.సత్యకుమార్ యాదవ్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం నగరంలో ఇండ్లాస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హాలులో 'అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సంరక్షణ' అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత మంత్రి సత్యకుమార్, కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి తదితరులతో కలిసి 'మెంటల్ హెల్త్ వాక్'ను జెండా ఊపి ప్రారంభించారు. 'అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లతో ప్రజల్లో మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. ఇండ్లాస్ హాస్పిటల్‌లో క్లినికల్ సైకాలజీ కోర్సులు ప్రారంభమైనట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో టెలీ మానస్ ద్వారా మానసిక ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాలోనూ మెంటల్ హెల్త్ కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి, ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డా. శ్రీహరిరావు, లండన్‌కు చెందిన ప్రముఖ ఈఎన్‌టీ సర్జన్ డా. కష్ణారెడ్డి, కంటి వైద్య నిపుణులు డా. ఇండ్ల స్వప్న, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఐఎంఏ - విజయవాడ అధ్యక్షులు డా. హనుమయ్య, పలువురు వైద్యులు, వైద్య విద్యార్థులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# మామూళ్ల మత్తులో ఎక్సైజ్

- ఉన్నతాధికారుల పేరుతోనూ వసూళ్లు !
- ఇవ్వకపోతే తనిఖీల పేరుతో బెదిరింపులు !!

**ప్రజాశక్తి - కంచికచర్ల :** కంచికచర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల మద్యంషాపుల్లో జరుగుతున్న అక్రమాలు వెలుగుచూస్తూనే ఉన్నాయి. ఎక్సైజ్ అధికారుల కన్నునన్నల్లో జరుగుతున్న అక్రమాలు బయటకు పొక్కకుండ ఒక్కో షాపు నుంచి ఆయా శాఖల అధికారులు నెలవారీ మాముళ్ల దండుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో మొత్తం ఎనిమిది మద్యంషాపులున్నాయి. వీటికి అనుబంధంగా రెండు మండలాల్లో 180కి పైగా బెల్ట్ షాపులున్నాయి. కంచికచర్లలోనే వీధి వీధికి మొత్తం 25కు పైగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. ఒక్కో బెల్ట్‌షాపు నుంచి ఎక్సైజ్ అధికారులకు నెలకు రూ.5 వేల చొప్పున మాముళ్ల అందుతున్నట్లు తెలిసింది. ఒక్క బెల్ట్‌షాపుల ద్వారానే ఎక్సైజ్ అధికారులకు నెలవారీ రూ.10 లక్షలకు పైగా మాముళ్ల అందుతున్నట్లు తెలిసింది. నెలవారి మాముళ్ల ఇస్తే రాత్రీ పగలు తేడా లేకుండా ఆయా గ్రామాల పరిధిలో ఏ సమయంలోనైన మద్యం అమ్ముకునే వెసులుబాటు సిబ్బంది కల్పించారని మహిళలు చెబుతున్నారు. మాముళ్ల ఇవ్వటం కాస్త ఆలస్యమైతే దాడులు చేయటమే కాకుండా కేసుల పేరుతో వేలాది రూపాయలు దండుకుంటున్నారని ఇటీవల పట్టుబడిన ఓ బెల్ట్ షాపు నిర్వాహకుడు వాపోయాడు. అప్పుడప్పుడు ఉన్నతాధికారులు బెల్ట్ షాపుల తనిఖీలకు వచ్చే ముందు స్థానిక ఎక్సైజ్ స్టేషన్లో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తూ, ఈ ప్రాంతంలో ఓ మద్యం షాపు బాధ్యతలు చూస్తున్న వ్యక్తి నుండి ముందుగా ఆయా గ్రామాల్లో బెల్ట్ షాపు నిర్వాహకులకు సమాచారం అందుతుందని చెబుతున్నారు. బెల్ట్‌షాపుల్లో మద్యం నిల్వలు లేకుండా జాగ్రత్త పడేందుకు సమాచారాన్ని లీక్ చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. తనిఖీలు తర్వాత ఉన్నతాధికారులకు మామూళ్ల పంపాలని చెప్పి అదనంగా వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శలు వస్తున్నాయి.

**అధిక ధరకు సరఫరా**



కంచికచర్ల, వీరులపాడు మండలాల పరిధిలో గల మద్యం షాపుల నుండి బెల్ట్ షాపులకు అధిక ధరలకు మద్యం సరఫరా చేసే సంబంధించిన షాపు నిర్వాహకులు పెద్దఎత్తున లాభాలు గడిస్తున్నారని పలువురు అంటున్నారు. ఒక్కో మద్యం షాపుకు అనుబంధంగా 25 నుండి 30 వరకు బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. మద్యం షాపుల నుండి బెల్ట్ షాపులకే ఎంఆర్‌పి ధరకు మించి ఎక్కువ ధరకు మద్యం సరఫరా జరుగుతోందని ఓ బెల్ట్ షాపు నిర్వాహకుడు పేర్కొన్నాడు. మద్యం షాపు నుండి ఒక్కో క్వార్టర్ బాటిల్‌కు రు.10, ఆఫ్ బాటిల్‌కు రూ.20, ఫుల్‌బాటిల్‌కు రూ.40 చొప్పున ఎక్కువ ధరకు సరఫరా చేస్తారని చెబుతున్నాడు. బెల్ట్‌షాపుల నిర్వాహకులు ఆయా గ్రామాల్లో ఒక్కో బాటిల్‌కు మరో 20 నుండి 40 రూపాయలు కలుపుకొని అమ్ముతారని ఓ మద్యం ప్రియుడు పేర్కొన్నాడు. బెల్ట్ షాపుకు ఎంఆర్‌పి ధర కన్నా పెంచి మద్యం సరఫరా చేయటం వల్ల ఒక్కో షాపుకు రోజుకు లాభం వేలల్లోనే ఉంటుందని అంటున్నారు.. ఇదంతా ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**బెల్టుషాపులకు అనుమతుల్లేవు : ఎక్సైజ్ సిఐ అఫ్రీన్నీసా బేగం**

కంచికచర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపులకు అనుమతులేవీ లేవని ఎక్సైజ్ సిఐ అఫ్రీన్నీసా బేగం తెలిపారు. అయితే ఆయా గ్రామాల పరిధిలో అనధికారికంగా బెల్ట్‌షాపులు నడుస్తున్నాయని చెప్పారు. బెల్ట్‌షాపుల విషయం తమ దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. బెల్ట్‌షాపుల వారి నుండి ఎవరికీ మామూళ్ల అందడంలేదని వివరణ ఇచ్చారు.



నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు జనార్ధనరావు అరెస్టు

వార్త మెయిన్‌లో

## ఆరోగ్య శ్రీ సేవలు బంద్

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోని 11 ఆస్పత్రుల్లో నిలిచిన సేవలు

వార్త మెయిన్‌లో

# అరెస్టులపై నిరసన

- పోలీసుల అదుపులో వైసిపి నేత
- సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకు విచారణ
- సిఐపై మాజీ మంత్రి పేర్ని ఆగ్రహం

**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్, కలెక్టరేట్ (కృష్ణా) :** ఇటీవల వైసిపి ఆధ్వర్యాన చేపట్టిన 'చలో మెడికల్ కళాశాల' కార్యక్రమానికి అనుమతులు లేవన్న కారణంగా పోలీసులు నమోదు చేసిన కేసులో ఆ పార్టీకి చెందిన మచిలీపట్నం నగర అధ్యక్షులు మేకల సుబ్బన్నను శుక్రవారం ఆర్.పేట సిఐ ఏసుబాబు అదుపులోకి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పేర్ని నాని...సిఐపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదుపులోకి తీసుకున్న సుబ్బన్నను వెంటనే విడుదల చేయాలని పట్టుబట్టారు. దీంతో మచిలీపట్నం పట్టణ పోలీసుస్టేషన్లో సిఐకు, పేర్ని నానికి మధ్య వాగ్వాదం జరిగింది. అనుమతులు లేని నిరసనలో పాల్గొన్నారంటూ పేర్ని నానితో సహా 400 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అంతేగాక కేసులోని వారందరికీ 41ఎ కింద నోటీసులు అంద చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకల సుబ్బన్న... పోలీసుల నోటీసులకు అందరం కలిసి సమాధానం ఇద్దామని వైసిపి వాట్సాప్ గ్రూపుల్లో మెసేజ్ చేశారు. ఈపోస్టు పోలీసుల విధులకు ఆటంకం కలిగించేవిధంగా ఉందంటూ విచారణ ముగిసే వరకు సుబ్బన్న తమ అదుపులోనే ఉంటాడని సిఐ ఏసుబాబు ఖరాకండిగా తేల్చి చెప్పారు. దీంతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నారని సిఐపై పేర్ని ఆగ్రహంతో ఊగిపోయారు. సిఐతో చాలాసేపు వాగ్వివాదానికి దిగారు.

**పేర్ని నానిపై చర్యలు తీసుకుంటా : ఎస్‌పి**

మాజీ మంత్రి పేర్ని నాని పోలీసుల విధులకు ఆటంకం కలిగించి బెదిరింపు ధోరణితో మాట్లాడారని, ఆయనపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని కృష్ణాజిల్లా ఎస్‌పి వి.విద్యాసాగర్ నాయుడు తెలిపారు. మచిలీపట్నంలోని ఎస్‌పి కార్యాలయంలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ సుబ్బన్నకు గత నెల 20న నోటీసు ఇచ్చామని, దానిని స్వీకరించకుండా విచారణకు హాజరుకాలేదని తెలిపారు. అంతేగాక విచారణకు సహకరించవద్దని ఇతర నిందితులను ప్రోత్సహిస్తూ వాట్సప్ మెసేజ్‌ల ద్వారా సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నాడని, దీంతో విచారణకు పిలిచి కోర్టులో హాజరుపరిచేందుకు ప్రయత్నిస్తుండగా, పేర్ని నాని, ఆయన అనుచరులు 20 మందికిపైగా మచిలీపట్నం టౌన్ పిఎస్ ఎస్‌హెచ్‌ఒ ఛాం బర్లోకి ప్రవేశించి విధుల్లో ఉన్న సిబ్బంది, ఆర్ పేట ఇన్ స్పెక్టర్ ఏసుబాబును బెది రిస్తూ మాట్లాడారని తెలిపారు.



పోలీసుస్టేషన్లో సిఐతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పేర్ని నాని తదితరులు

# అతిసారపై నివేదికలు వెల్లడించాలి : సిపిఎం

**ప్రజాశక్తి - విజయవాడ :** నగరంలో అతిసార ప్రబలడానికి అధికారులు చెబుతున్న కారణాలు సహేతుకంగా లేవని సిపిఎం నేతలు పేర్కొన్నారు. మంచినీటి కాలుష్యం, అతిసార కారణాలపై నివేదికలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. శ్రీశ్రీ భవన్లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, విఎంసిలో సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారులతో అబద్ధాలు చెప్పిస్తోందని విమర్శించారు. న్యూ రాజరాజేశ్వరిపేటలో అతిసార ప్రబలి జనజీవనం అస్తవ్యస్తమైనా ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం స్పందించ లేదన్నారు. అతిసార మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు. తక్షణమే పాడైపో యిన పాత పైపులైన్ల స్థానంలో కొత్త పైపులైన్లు ఏర్పాటు చేయాలని, రక్షిత మంచినీటిని అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నెల రోజుల క్రితం అతిసారతో నలుగురు చనిపోయారని, సుమారు వెయ్యి మంది అనారోగ్యం పాలయ్యారని తెలిపారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. పైపెచ్చు కార్పొరేషన్ మంచినీటి కాలుష్యం అతిసారకు కారణం కాదని, నాలుగు ప్రైవేట్ ఆర్ఒ ప్లాంట్ల నీరే కారణమని విఎంసి సమావేశంలో ఉన్నతాధికారులు చెబుతూ తప్పును కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అనుమతులు లేకుండా ఆర్వో వాటర్ ప్లాంట్లను అధికారులు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. అందరూ ఆర్ఒ ప్లాంట్ల నీరే తాగలేదన్నారు. మరోపక్క కార్పొరేషన్ మంచినీరు తాగటం వల్లే అనారోగ్య పాలయ్యా మని ప్రజలు వాపోతున్నారని తెలిపారు. అతిసారకు కారణాలపై ఒక స్వతంత్రమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న వారికి వైద్య ఖర్చులు ఇవ్వాలని, పనులు కోల్పోయిన వారికి కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం చేయాలని, అనుమతిలేని ఆర్ఒ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంచినీటి పరీక్షలు జరిపే లేబొరేటరినీ విజయవాడలోనూ ఏర్పాటు చేసి నిరంతరం పరీక్షలు జరపాలని కోరారు. మీడియా సమావేశంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణ రావు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్నసిహెచ్.బాబురావు, చిత్రంలో కాశీనాథ్, సత్యబాబు

## ఎయిన్స్ నియంత్రణపై 5 కె మారథాన్

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** యువతలో హెచ్ఐవి/ఎయిడ్స్‌పై పూర్తి అవగాహన పెంచేవిధంగా జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యాన శుక్రవారం 5 కె మారథాన్ నిర్వమించారు. ఎపి స్టేట్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కె నీలకంఠ రెడ్డి, సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్, డా.కె.సుచిత్ర, ఐఈసి జాయింట్ డ్కెరెక్టర్, డా.టి.మంజుల, డా.అంకినీడు ప్రసాద్, కష్ణా జిల్లా ఏడి ఎమ్అండ్‌హెచ్‌ఓ డా.భాను నాయక్, ప్రిపర్ సంస్థ కో- ఆర్డినేటర్, డాక్టర్ రాజేంద్రప్రసాద్ తదిరుతులు పాల్గొన్నారు.

## హస్త కళా ప్రదర్శన ప్రారంభం




**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** కళల పరిరక్షణకు, కళాకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం విశేష కషి చేస్తోందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. విజయవాడ పటమట ఎన్‌టీఆర్ సర్కిల్ సమీపంలోని మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో అఖిల భారత హస్తకళా వస్తువులు, కళాత్మక వస్త్ర ప్రదర్శన, అమ్మకం వేదిక గాంధీ శిల్ప బజార్‌ను శుక్రవారం మంత్రి ఎస్.సవిత, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, లేపాక్షి ఛైర్మన్ డా.పి.హరిప్రసాద్, ఎండీ ఎం.విశ్వ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా హస్తకళాకారులు తయారుచేసిన ఉత్పత్తులను ఒకే వేదికపై తీసుకువచ్చి అమ్మకాలు నిర్వహించేలా ఈనెల 10 నుండి 19వ తేదీ వరకు పది రోజుల పాటు శిల్ప బజార్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి ఓఎస్‌డీ ఐవీ లక్ష్మీనాథ్, కేంద్ర ప్రభుత్వ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కమిషన్ ఏడీ అపర్ణా లక్ష్మీ, లేపాక్షి మేనేజర్ ఎం.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆయుష్‌కు రూ.166 కోట్లు విడుదల : మంత్రి

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** ఆయుష్ శాఖను పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం స్థానిక డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఆయుష్ శాఖకు చెందిన పీజీ విద్యార్థులు, హౌస్ సర్జన్స్ స్టైఫండ్స్ పెంచినందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి రాష్ట్ర ఆయుష్ శాఖ అభివద్ధి కార్యక్రమాల కోసం కేంద్రం రూ.166 కోట్లు మంజూరు చేసిందన్నారు. ధర్మవరం, కాకినాడల్లో కొత్తగా ఆయుర్వేద కళాశాలలు మంజూరు చేశామన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఆయుష్ శాఖకు చెందిన ఐదు ఆస్పత్రులను, మూడు కాలేజీలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు.. ఆయుష్ వ్యవస్థని మరింత పటిష్టపరిచే విధంగా బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది మొత్తం కలిపి 500 పోస్టుల నియామకాలు చేపట్టబోతున్నామన్నారు. విజయవాడ ఆయుర్వేద కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆయుర్వేద కళాశాలలు విశాఖపట్నం, కాకినాడలలో మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖ డైరెక్టర్ దినేష్ కుమార్, ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ వీసీ డాక్టర్ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి, ఆయుష్ డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ పి. సాయి సుధాకర్, డాక్టర్ నోరి రామ శాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ కె.నిర్మలా జ్యోతి బాయ్, ఆయుర్వేద కళాశాలకు చెందిన పీజీ, హౌస్ సర్జన్లు పాల్గొన్నారు.

## 'స్పా' స్నాతకోత్సవంలో 276 డిగ్రీలు ప్రదానం




**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ స్థాపించిన జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థ అయిన విజయవాడలోని ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ స్కూల్ తొమ్మిదవ స్నాతకోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో 276 మంది యుజి, పిజి విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. 2024-25కు గాను 10 మంది గ్రాడ్యుయేట్లు బంగారు పతకాలను, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో యుజి, పిజిలోని 12 మంది విద్యార్థులు ఉత్తమ థీసిస్ అవార్డులను అందుకున్నారు. స్పా డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ శ్రీకొండ 2024-25 విద్యా సంవత్సరానికిగాను ఇన్స్టిట్యూట్ సాధించిన విజయాలను హైలైట్ చేస్తూ వివరణాత్మక నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) డైరెక్టర్ డాక్టర్ కె.ఎన్. సత్యనారాయణ, విజయవాడ గవర్నర్ల బోర్డు ఛైర్‌పర్సన్ డాక్టర్ అమోఘ్ కుమార్ గుప్తా, దేశంలోని ప్రసిద్ధ ఆర్కిటెక్ట్‌లు ప్లానర్‌లతో సహా 500 మందికి పైగా పాల్గొన్నారు.

## అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణం : గోనుగుంట్ల



**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** అమరావతిలో అద్భుతమైన అత్యాధునిక వసతులతో సెంట్రల్ లైబ్రరీ నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రపంచ స్థాయిలో గుర్తింపు ఉండేలా ఐదెకరాల్లో లైబ్రరీ నిర్మిస్తామని తెలిపారు. దీనిపై నిర్వహించిన వర్క్‌షాపులో పలువురు ఆర్కిటెక్చరర్లు పాల్గొన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మౌలిక వసతులు కల్పన బోర్డు ఛైర్మన్ రాజశేఖర్, గ్రంథాలయ సంస్థ బోర్డు డైరెక్టర్ డైరెక్టర్ రాసాని పద్మజ, రామూర్తి, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కష్ణ మోహన్ తదితరలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుపై సమీక్ష

**ప్రజాశక్తి - విజయవాడ :** విజయవాడ డివిజన్ సబ్ కలెక్టర్ కావూరి చైతన్య శుక్రవారం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల అధికారులతో సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్, జిల్లా పౌర సరఫరాల అధికారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. జిల్లాలో 2 లక్షల టన్నుల ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు చెప్పారు.




## మైనారిటీ యువతకు ఖతార్‌లో ఉద్యోగావకాశాలు

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** రాష్ట్రంలోని ముస్లిం, క్రైస్తవ, ఇతర మైనారిటీ వర్గాల యువతకు నర్సింగ్, హెల్త్‌కేర్, టెక్నికల్, సేవా రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా అవసరమైన శిక్షణ అందించి, ఖతార్‌లో ఉపాధి కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎన్‌టిఆర్ జిల్లా ఈడీ ఫర్జానా బేగం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రిజిస్టర్ నర్స్ ఉద్యోగానికి మైనారిటీ (పురుషులు, మహిళలు) అభ్యర్థులు చేసుకోవచ్చని, బీఎస్‌సీ/జీఎన్‌ఎం పూర్తిచేసి 21-40 ఏళ్ల మధ్య వయసు ఉండాలని పేర్కొన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.1.20 లక్షల వేతనం ఉంటుందని, ఉచిత నివాసం, ఉచిత రవాణా, వైద్యం, వీసా, విమాన ఛార్జీలు ఉంటాయని తెలిపారు. ఈనెల 13న నమోదు, ఇంటర్వ్యూలు ఉంటాయని, అభ్యర్థులు తమ వివరాలను జిల్లా మైనారిటీ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. వివరాలకు 9849901148, 9985306408, 0866-2491148 నంబర్లలో సంప్రదించాలని కోరారు.



## ఎలక్ట్రానిక్స్ ఉత్సవ్ ప్రారంభం

**ప్రజాశక్తి-ఉయ్యూరు** : జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ ఉయ్యూరు సర్కిల్ ఆధ్వర్యంలో శక్రవారం ఆర్యవైశ్యప్రార్థనా మందిరంలో ఏర్పా టుచేసిన ఎలక్ట్రానిక్స్ ఉత్సవ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉయ్యూరు చైర్మన్ విసత్యనారాయణ, జీఎస్టీ అడిషనల్ కమిషనర్ ఆర్, బాలాజీబాబు, జాయింట్ కమిషనర్ జె.కల్పన, డీసీ టీవో ఎం. స్వరూపరాణి, ఎంపీడీవో శేషగిరిరావు,పలువురు డిజిటల్స్ అధినేతలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : తాడిగడప మున్సిపాలిటీ పోరంకిలోని వివి ఆన్‌ఫ్రా, రాయల్ రిడ్జ్‌లో కేంద్ర ప్రభుత్వం సవరించిన జీఎస్టీ స్లాబులు సామాన్యులు అందరికీ తెలియాలనే ఉద్దేశంతో ఎలక్ట్రానిక్ ఉత్సవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఎలక్ట్రానిక్ వస్తువులు, గహౌపకరణాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారం రోజులు పాటు జరిగే ఈ ప్రదర్శనను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.



ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

## ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని విద్యార్థుల ప్రదర్శన

**ప్రజాశక్తి-ఉయ్యూరు** : పరిసరాల పరిశుభ్రత పాటించి ప్లాస్టిక్ వినియోగత తగ్గించడంద్వారా పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని అవగాహన కల్పిస్తూ శ్రీశ్రీనివాస అక్ష రాలయ సీబీసీఎస్ఈ పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఆట పాటలతో ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పనులు చేపట్టి అనంతరం ఉయ్యూరు సెంటర్వరకు ప్లకార్డులతో పరిసరాల పరిశుభ్రంగా ఉంచండి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిం చండి, హరిత భూమికి మనమే రక్షక్షులు అని నినాదాలు చేస్తూ ప్రదర్శన చేపట్టారు. ఉయ్యూరు చైర్మన్ వి.సత్యనారాయణ ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. పిల్లల్లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, గ్రామాలను, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్న సంకల్పం విద్యార్థుల్లో నాటాలన్నది లక్ష్యంగా శ్రీశ్రీనివాస విద్యాసంస్థల అధినేతలు పరుచూరి శ్రీనివాసరావు, నీలిమ అన్నారు. సురేశ్ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పొరపాట్లకు తావులేకుండా ధాన్యం సేకరణ

- కలెక్టర్ డికె బాలాజీ

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)** : ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జిల్లాలో ధాన్యం సేకరణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో బందరు డివిజన్ పరిధిలోని తహాశీల్దార్లు, వీఆర్వోలు, గ్రామ వ్యవసాయ సహాయకులు (విఏఏ), సాంకేతిక సహాయకులకు (టిఏ) ఖరీఫ్ సీజన్ 2025-26 సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన ధాన్యం సేకరణపై అవగాహన శిక్షణ సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ అధికారులు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుకు పూర్తి మద్దతు ధర అందించడంలో అధికారులు, సిబ్బంది క్రియాశీలకంగా పని చేయాలన్నారు. గత సంవత్సర ధాన్యం సేకరణలోని లోటుపాట్లను గుర్తించి అవి పునరావతం కాకుండా ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ముఖ్యంగా గోనె సంచులు, రవాణా వాహనాలు, హమాలీల కొరత రాకుండా ముందస్తు ప్రణాళిక కలిగి



మాట్లాడుతున్న కలెక్టర్ డీకే బాలాజీ

ఉండాలన్నారు.నాణ్యత ప్రమాణాలు పాటించి తమ పంటకు పూర్తి మద్దతు ధర పొందే విధంగా ఆయా అంశాల పట్ల రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉదయం వేళల్లో మంచు ఆరక మునుపు, అదేవిధంగా రాత్రి వేళల్లో వరి కోత యంత్రాలతో కోత కోయకుండా చూడడం ద్వారా తేమ శాతాన్ని తగ్గించవచ్చని దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. బందరు ఆర్డిఓ కే స్వాతి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి శివరాం ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, సహకార శాఖ జిల్లా అధికారి కే చంద్రశేఖర్ రెడ్డి, తహాశీల్దార్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాశక్తి-బంటుమిల్లి:** బంటుమిల్లి మండల రైతు సంఘం మహాసభ స్థానిక గుండా బత్తుల ఆంజనేయులు భవనంలో మలిశెట్టి శివరాం ప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా రైతు సంఘం సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్ధన్ రావు జెండా ఎగురవేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మలిశెట్టి శివరాం ప్రసాద్, కార్యదర్శిగా లంకదాసుల అజయ్ ఘోష్, ఉప కార్యదర్శిగా కంఠమనేని మురళీమోహన్, ఉపాధ్యక్షుడిగా తమ్ము శ్రీనివాసరావు , కమిటీ మెంబర్లుగా ప్రస్తుతం 11 మందిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంలో నూతన కమిటీ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం బంటుమిల్లి మెయిన్ కాలవ పరిధిలో దాల్వా వరిసాగుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చి, వ్యవసాయాన్ని, ఆక్వారంగాన్ని, రైతాంగాన్ని ఆదుకో వాలని, కాపాడాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## 'కోటి సంతకాల సేకరణ' పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-అవనిగడ్డ** : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మెడికల్ కాలేజీల్లో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం అనే కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది. అవనిగడ్డలో శుక్రవారం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, రైతు విభాగం రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం పోస్టర్ను పార్టీ నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఆ పార్టీ ఎస్సీ భాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలుపుర్తి రమేష్, పార్టీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్, పార్టీ బూత్ విభాగం జిల్లా అధ్యక్షులు మద్ది చిన్న పాల్గొన్నారు.**ప్రజాశక్తి - గుడివాడ** : టిడిపి పాలనపై వ్యతిరేకంగా 175 నియోజకవర్గాలలో ప్రజా సంఘాలతో కలిసి వైయస్సార్‌సిపి ఆధ్వర్యంలో 45 రోజుల పాటు నియోజకవర్గం నుంచి గ్రామ స్థాయి వరకూ ప్రజా ఉద్యమం చేపడుతున్నట్లు వైసిపి పట్టణాధ్యక్షుడ గొర్ల శ్రీను అన్నారు. శుక్రవారం స్థానిక రజేంద్రనగర్‌లోని వైసిపి కార్యాలయంలో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గొర్ల శ్రీను మాట్లాడుతూ సంతకాల సేకరణలో భాగంగా రచ్చబండలో నాయకులు పాల్గొని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మట్టా జాన్ విక్టర్, చుండూరి శేఖర్, గోళ్ళ రామకష్ణ, చింతల భాస్కర్, కందుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



అవనిగడ్డలో...



గుడివాడలో...

## డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ప్రజాశక్తి-కంకిపాడు** : పెనమలూరు ఎంఎల్ఏ బోడే ప్రసాద్ శుక్రవారం పోరంకిలో అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనమలూరు నియోజకవర్గ పరిధిలో ప్రజలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు లక్ష్యంగా మార్గదర్శకాలు రూపొందించుకుని పని చేస్తున్నామన్నారు. అదే క్రమంలో పోరంకి నిడమానూరు రోడ్డులోఅధిక వర్షం కారణంగా రోడ్డు మొత్తం మురుగు నీటితో నీటమునిగి ప్రజలకు అత్యంత అసౌకర్యమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. అపరిశుభ్రమైన వాతావరణాన్ని మార్పు చేయాలని ఉద్దేశ్యంతో ఒక వైపు డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేశామని, ప్రస్తుతం మరలా రెండవ వైపు డ్రైనేజీ నిర్మాణం కొరకు 33 లక్షల రూపాయల నిధులతో డ్రైనేజీ నిర్మాణం ప్రారంభిస్తున్నామని అన్నారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో కోట్ల రూపాయల అభివద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.



## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వార్షికోత్సవం

**ప్రజాశక్తి - గుడివాడ** : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ప్రజలకు మరింత చేరువు అయ్యేందుకు బ్యాంక్‌లో లాకర్ల సౌకర్యం కల్పించి, ఖాతాదారులకు తక్కువ ధరకు రుణాలు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని గుడివాడ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మాగంటి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక సత్యనారాయణపురం కిన్నెర కాంప్లెక్స్‌లోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లో 3వ వార్షికోత్సం కేక్‌ను శ్రీనివాస్ కట్ చేసి ఖాతాదారులకు అందజేశారు.బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ గుడ్లవల్లేటి మెహన్‌కుమార్, ఖాతాదారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## నిల్వ ఉంచిన బాణాసంచా స్వాధీనం

**ప్రజాశక్తి-మొవ్వ:** ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు ఆదేశాలు మేరకు మచిలీపట్నం స్పెషల్ బ్రాంచ్ పోలీసులు గురువారం అర్ధరాత్రి వరకు నిర్వహించిన తనిఖీలలో వేలాది రూపాయల విలువ గల బాణాసంచా సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. కూచిపూడి ఎస్సై కే ఎన్ విశ్వనాథ్, వారి సిబ్బంది సహకారంతో మచిలీపట్నం స్పెషల్ పార్టీ ఆర్ ఎస్ఐ చందనకిరణ్, సిబ్బంది కలిసి పెదపూడి గ్రామ పరిధి లో పెడసనగల్లు రోడ్డు లోని కటకం పూర్ణ చంద్ర రావు(చిట్టి) షాప్‌లో లైసెన్స్ లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన సుమారుగా 60 వేల రూపాయల విలువగల దీపావళి బాణాసంచా సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. దుకాణదారులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కే ఎన్ విశ్వనాథ్ తెలిపారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : కంకిపాడు మండలం ఉప్పులూరు లో అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన దీపావళి సామాగ్రి ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ సత్యం సురేష్ తన సిబ్బందితో పెట్రోలింగ్ తిరుగుతుండగా ప్రభుత్వ అనుమతులు లేకుండా దీపావళి ముందు గుండు సామాగ్రి కలిగి ఉన్నట్లుగా సమాచారం అందింది. దీంతో నిల్వ ఉంచిన వంగర వెంకటేశ్వరరావు ఇంటిపై దాడి చేసి రూ.,2,68,318 విలువచేసే దీపావళి మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. సీఐ మురళీకష్ణ, అదనపు ఎస్ఐ తాతాచార్యులు, బిల్లులను పరిశీలించి కేసు నమోదు చేశారు.



మొవ్వలో...



ఉప్పులూరులో..

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)** : ముఖ్యమంత్రి సహాయ నిధి పేద రోగులకు ఆపదలో తోడుగా నిలుస్తుం దని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలోని 8 మంది రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మొత్తం రూ.3.94 లక్షల చెక్కులను ఎమ్మెల్యే శుక్రవారం రాత్రి గన్నవరంలోని తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు, ఈ నిధికి దరఖాస్తులు వైద్య చికిత్స పొందిన ఆరు నెలల లోపులోనే సమర్పించాలని రోగులకు సూచించారు.**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్** : అత్యవసర వైద్యచికిత్సలు అవసరమైన వారికి ప్రభుత్వసాయం ఎంతో ఉపయోగపడుతోందని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,కష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ తెలిపారు. మచిలీపట్నం మండలం కానూరు గ్రామం ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కుని లబ్ధిదారుడైన బొడ్డు వాకలయ్యకు రూ.23,600 అందచేసారు. సెక్రెటరీ శ్రీహరి, పీత రాము, బొమ్మిడి ఏడుకొండలు, గోపు వెంకటరమణ, బోలిశెట్టి నాని, మోపిదేవి కష్ణ పాల్గొన్నారు.



చెక్కులు అందిస్తున్న ఎంఎల్ఏ యార్లగడ్డ

## ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే : ఎంఎల్ఏ

**ప్రజాశక్తి-గూడూరు** : పెడన నియోజకవర్గ పెడన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, నాయకుల నుండి ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అర్జీలు స్వీకరించారు. పలు సమస్యలపై సంబంధిత అధికారులకు చరవాణి నుండి ఆదేశించి, సమస్యను వెంటనే పరిష్కరించారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రతిరోజు ప్రజల మధ్య అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కషి చేస్తున్నామన్నారు. రోడ్లు, డ్రైన్లు, స్ట్రీట్ లైట్లు, మంచినీటి సమస్యలు పరిష్కరించమని ప్రజల పెద్ద ఎత్తున అర్జీలు ఇస్తున్నారని, వాటన్నిటి పరిశీలించి,అధికారుల సహకారంతో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కషి చేస్తానన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన



విజయవాడ : కృష్ణలంక రాణి గారితోటలోని శాంపిల్ బిల్డింగ్‌లో నవజీవన్ బాల భవన్, డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమాన్ని కృష్ణలంక కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. సామాన్య ప్రజలకు అన్ని వైద్య రకాల వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయటం హర్షించదగిన విషయమన్నారు. ఉచితంగా బిపి, డయాబెటిస్, గుండెకు సంబందించిన పరీక్షలు, జనరల్, ఆప్తమాలజి, ఆర్థో, డెంటల్‌కు సంబంధించి వైద్యం అందించడంతోపాటు మందులను ఉచితంగా అందజేసిన నజీవన్ బాల భవన్, పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు. నవజీవన్ బాల భవన్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ మర్రెడ్డి మాట్లాడుతూ.. నవజీవన్ బాల భవన్ పేదల అభివృద్ధి కోసం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాల భవన్ ప్రోగ్రామ్ మేనేజర్ గోళ్ళముడి శేఖర్ బాబు, పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ వైద్యులు వశిష్ఠ, కార్తీక్, రాధికా, కుశాలి, మెడికల్ క్యాంపు ఆర్గనైజర్ స్వామి, నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్స్ నజ్మా, జాకబ్ రాజు, పాల్గొన్నారు

## మానసిక ఆరోగ్యంపై అవగాహన

**ప్రజాశక్తి- నందిగామ :** అంతర్జాతీయ మెంటల్ హెల్త్ డే సందర్భంగా మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు నందిగామ



గవర్నమెంట్ హాస్పటల్‌లో మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో శుక్రవారం మెంటల్ హెల్త్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ పాల్గొని రోగులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, ట్రెజరర్ మాడుగుల స్టాలిన్ బాబు, పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా తిరువూరు అభివృద్ధి : ఎమ్మెల్యే



**ప్రజాశక్తి - తిరువూరు :** తిరువూరు నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సొంత పార్టీ కౌన్సిలర్లకు షాక్ ఇచ్చారు. వైసిపి కౌన్సిలర్ల సభ్యత్వాన్ని రద్దు చేయకుండా అడ్డుకుని పార్టీలకతీతంగా తిరువూరును అభివృద్ధి చేయాలని తెలిపారు. చైర్‌పర్సన్ కొలికపోగు నిర్మల అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం జరిగింది. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు హాజరై వైసిపికి చెందిన ఇద్దరు మహిళా కౌన్సిలర్ల సభ్యత్వ రద్దుపై జరిగిన చర్చిలో ఆయన తీవ్రంగా స్పందించారు. గత నెలలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో వైసిపికి చెందిన కౌన్సిలర్లు రామవరపు మంజుల, అనుమోలు రమాదేవి వరుసగా మూడు సమావేశాలకు రానందున వారి కౌన్సిల్ సభ్యత్వం రద్దుకు జరిగిన ఓటింగ్‌లో టిడిపి, వైసిపి ఫిరాయింపు కౌన్సిలర్లు 10 మంది అనుకూలంగా ఓటు వేయగా వ్యతిరేకంగా 9 మంది వైసిపి కౌన్సిలర్లు ఓటేశారు. ఈ అంశాన్నిపై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చైర్ పర్సన్ ఆ సమయంలో చెప్పి సమావేశాన్ని ముగించారు. అయితే, శుక్రవారం జరిగిన సమావేశంలో మంజుల, రమాదేవి సభ్యత్వాలను రద్దు చేయకుండా మానవత దృక్పథంతో ఆమోదింపజేయాలని వైసిపి కౌన్సిలర్ మోదుగ ప్రసాద్ ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రజా ప్రతినిధులుగా సేవ చేసేందుకు ప్రజలు ఒక అవకాశం ఇచ్చారని, ఒకరిద్దరూ కౌన్సిలర్లు (పరోక్షంగా టిడిపి కౌన్సిలర్లను ఉద్దేశించి) అందర్నీ తప్పుదారి పట్టించి తిరువూరు పట్టణంలో రెండు కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ కుట్రను తిప్పికొడుతున్నానని ప్రకటించి సొంత పార్టీ కౌన్సిలర్లకు షాక్ ఇచ్చారు. ఎన్నికల వరకే రాజకీయాలని, అనంతరం పార్టీలకు అతీతంగా తిరువూరు పట్టణంలోని ప్రతి వార్డును అభివద్ధి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# ఖాళీ బిందెలతో మహిళల ధర్నా



**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** మొగలరాజపురం బోయపాటి మాధవరావు రోడ్ కొండ ప్రాంత ప్రజలు తాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం తూర్పు సిటీ కార్యదర్శి పుప్పాల కృష్ణ అన్నారు. తాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం బోయపాటి మాధవ రావు రోడ్ వద్ద ఖాళీ బిందెలతో మహిళలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మంచినీరు సకాలంలో రావడం లేదని, రెండు మూడు రోజులకు ఒకసారి వస్తున్నాయని, వచ్చినా సన్నటి దారతో వస్తున్నాయని, దీంతో నీరు అందక స్థానికులు పడుతున్నారని తెలిపారు. అర్ధరాత్రి సమయాల్లో రావడము వల్ల మంచినీటి సమస్యతో ఈ ప్రాంత ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు అనేక పర్యాయాలు వినతులు, విజ్ఞాపనలు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఈ ప్రాంతంలో కలుషిత నీటితో డయేరియా వలన ఏడుగురు మరణించారని, అనేకమంది అనారోగ్యం పాలయ్యారని గుర్తు చేశారు. అప్పుడు కూడా ఈ పాలకులు హడావిడి మినహా మంచినీరు అందించడంలో చిత్తశుద్ధి చూపలేదని తెలిపారు. ప్రభుత్వం, కార్పొరేషన్ అధికారులు తక్షణమే సమస్యకు పరిష్కారం చూపకపోతే కొండ ప్రాంత ప్రజలందరినీ కలుపుకొని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో సిపిఎం సీనియర్ నాయకులు మురహరి, వెంకటనాయుడు, నాగరాజు, రేపల్లె సత్యనారాయణ, వోలెటి పద్మ, వెంకాయమ్మ, జయలక్ష్మి, విజయలక్ష్మి, చంద్రిక పాల్గొన్నారు.



## దుర్గగుడి పాలక మండలి సభ్యురాలిగా కళావతి

**ప్రజాశక్తి- నందిగామ :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యురాలిగా (డైరెక్టర్‌గా) నియమితులైన మన్నే కళావతికి టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి కార్యాలయంలో దేవినేని ఉమా.. మన్నే కళావతిని సత్కరించి, దేవస్థానం సేవలలో ఆమె మరింత కషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్, ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## బుడమేరు డైవర్షన్ ఛానల్ పరిశీలన



**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం:** ఎన్‌టిటిపిఎస్ అధికారులు విద్యుత్ కేంద్రం నుంచి భారీ మొత్తంలో బూడిద నీరు బుడమేరు డైవర్షన్ కెనాల్‌లోకి విడుదల చేయ డంతో ఆర్ డబ్లుయ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లో తాగునీటి పంపిణీ నిలిచిపోయింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్ చైతన్య శుక్రవారం బూడిద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. పరిస్థితిని గమనించి ఎంపిటిసి ఇంజనీర్‌తో నివారణ చర్యలపై చర్చించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రతిపక్ష నాయకులతో కలిసి వివరాలు సేకరించి, కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తానని తెలిపారు. బూడిద కలిసే ప్రదేశాన్ని గమనించిన చీఫ్ ఇంజనీర్ శివ రామాంజనేయులు.. బూడిద కలపడంలో కుట్రలు లేవని, వీలైనంత త్వరలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. సబ్ కలెక్టర్ వెంట కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చిట్టిబాబు, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఆర్డబ్ల్యూఎస్ పంప్ హౌస్‌ను పరిశీలించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్రజాశక్తి - తిరువూరు :** రెండు బైకులు ఢీకొని వ్యక్తి మతి చెందిన సంఘటన తిరువూరులో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిట్టేల గ్రామానికి చెందిన తెల్లె వెంకటేశ్వరరావు(60) బైక్‌పై ఇంటి నుండి తిరువూరు వెళ్తుండగా పిటి.కొత్తూరు వద్ద ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టారు. ఈ ఘటనలో వెంకటేశ్వరరావు తలకు బలమైన గాయం కావడంతో చికిత్స కోసం విజయవాడకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్య నారాయణ తెలిపారు.

## సిజెఐపై దాడి చేసిన న్యాయవాదిపై ఫిర్యాదు

**ప్రజాశక్తి- నందిగామ ::** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన రాకేష్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ నందిగామ చెందిన న్యాయవాది షేక్ ఆజాద్ నందిగా పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. సిజెఐపై దాడికి ప్రయత్నించిన సుప్రీం కోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్‌పై, సోషల్ మీడియాలో కోర్టులపై అసభ్యకరమైన పోస్టులు పెట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నందిగామ బార్ అసోసియేషన్ న్యాయవాదులు షేక్ ఆజాద్, ఎక్కిరాల హనుమంతరావు, దున్న కోటేశ్వరావు, కస్తాల చరణ్ , యరగని వీరబాబు , దారెల్లి అరుణ్ కుమార్, గోపి, నూతన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## డాక్టర్ రత్న ప్రియదర్శినికి సత్కారం

**ప్రజాశక్తి-వత్సవాయి :** మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో ఆయుర్వేద వైద్యశాల రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఆయుష్ కేంద్రంగా ఎంపికైన నేపథ్యంలో వైద్యాధికారి డాక్టర్ వై ప్రియదర్శిని శుక్రవారం ఘనంగా సత్కరించారు. వైసిపి ప్రచార విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కనకపుడి భాస్కరరావు. ఆర్ఎంపి నాగేశ్వరరావు, కాంపౌండర్ ఎస్ శైలజ, యోగా శిక్షకులు కే కృష్ణవేణి, పంచకర్మ తెరపిస్టు కే శ్రీజ, డి రాజారావు ఏఎన్ఎం జ్ఞానమ్మ మహిళా సంరక్షణ కార్యదర్శి తదితరులు ప్రియదర్శినిని సన్మానించారు.

## డైరీ ఆవిష్కరణ

**ప్రజాశక్తి- నందిగామ :** ఉపాధ్యాయ నియామకాలు చేపట్టటం పట్ల పిఆర్‌టియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ నవాబ్ జానీ, సోల రాఘవ రాజు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం విజయవాడ ప్రతిభ కోచింగ్ సెంటర్ అధినేత జంపాన సుధాకర్ సౌజన్యంతో డైరీని ఆవిష్కరించారు. నిష్పక్షపాతంగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టిన సిఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేష్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిభ కోచింగ్ సెంటర్ అధినేత జంపాల సుధాకర్ మాట్లాడుతూ ఈ డిఎస్‌సిలో తమ కోచింగ్ సెంటర్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులతో పాటు ఉద్యోగాలు సాధించారని తెలిపారు.

## 'కోటి సంతకాల ప్రజా ఉద్యమం' పోస్టర్ల ఆవిష్కరణ

**ప్రజాశక్తి - విజయవాడ సిటీ :** టిడిపి కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందంటూ ఎమ్మెల్సీ మొహమ్మద్ రుహుల్లా పేర్కొన్నారు. స్థానిక బ్రాహ్మణ వీధిలోని విజయవాడ పశ్చిమ వైసిపి కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి చేపట్టనున్న కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ పోస్టర్‌ను మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ మొహమ్మద్ రుహుల్లా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాయన భాగ్యలక్ష్మి, మహ్మద్ రుహుల్లా, కర్నాటి రాంబాబు మాట్లాడుతూ ప్రయివేటు వ్యక్తుల లాభాపేక్ష కోసం మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రయివేటీకరణ చేస్తోందని ఆరోపించారు. అక్టోబర్ 10 నుంచి నవంబర్ 24వ తేదీ వరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని దశల వారీగా నిర్వహించి గవర్నర్‌కు అందజేస్తామని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత మెడికల్ కాలేజ్‌ల పిపిపి విధానాన్ని రద్దు చేస్తామని తెలిపారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ప్రజా ఉద్యమం చేపట్టనున్నట్లు ఆ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వైసిపి కోటి సంతకాల సేకరణ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, పాల్గొన్నారు.

**ప్రజాశక్తి- నందిగామ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోటి సంతకాల సేకరణ పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రభుత్వం ప్రైవేటుపరం చేయాలని కుట్రలు పన్నుతోందని, ఆ కుట్రలను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.



విజయవాడలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నేతలు

**ప్రజాశక్తి - తిరువూరు :** వైద్యకళా శాలలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించే కోటి సంతకాల కార్యక్రమ వాల్ పోస్టర్లను పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు తంగిరాల రామిరెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి శుక్రవారం తిరువూరులోని నియోజకవర్గ కార్యాలయంలో అవిష్కరించారు. ప్రతి గ్రామంలో ఇంటింటికెళ్ళి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేస్తే జరిగే నష్టాన్ని ప్రజలకు వివరించి సంతకాలు సేకరణ చేయించాలని రామిరెడ్డి కార్య కర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తాళ్లూరి నవీన్, చలమాల సత్య నారాయణ, కాలసాని నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



మిల్లర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

## ధాన్యం సేకరణకు మిల్లర్లు సహకారం అందించాలి : కలెక్టర్

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** జిల్లాలో రైతుల నుండి ఖరీఫ్ ధాన్యం సేకరణకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైస్ మిల్లర్లను కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ హాలులో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి ధాన్యం సేకరణ పై రైస్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ కాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జిల్లా యంత్రాంగము, మిల్లర్లు కలిసికట్టుగా పనిచేయాల్సి ఉందన్నారు. గత సంవత్సరం ఖరీఫ్ కాలంలో దాన్యం సేకరణలో తలెత్తిన సమస్యలను, అనుభవాలను దష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం రైతులకు అలాంటి పరిస్థితి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ధాన్యం సేకరించుటకు సిద్ధం కావాలన్నారు. గత సంవత్సరం 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యం కాగా 6.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. ఈ సంవత్సరం 7.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇటీవల కాలంలో యంత్రాలతో వరి కోతలు జరగడం రాను రాను పెరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి, జిల్లా ఇన్చార్జి రవాణా అధికారి శ్రీనివాస్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు వీరయ్య, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.





# గుంతల రహదారులతో ఇబ్బందులు

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు మండలంలోని గుడ్లవల్లేరు నుంచి విన్నకోట వెళ్లే రహదారి పూర్తిగా గతుకుల మయంగా మారింది. అలాగే జేమ్స్‌పేట నుంచి వెళ్లే కట్టవానిచెరువు వెళ్లే రోడ్డులో ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది. వాహన చోదకులకు తమ ప్రయాణంలో ప్రత్యక్ష నరకం కనబడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడిందంటే రోడ్లుపై గోతుల్లో వర్షపునీరు చేరి ఎంత లోతు ఉందో తెలియక వాహన చోదకులు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు. వెంటనే ఈ రోడ్లను నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఇదిలా ఉంటే ఈ రోడ్ల నిర్మాణం చేస్తున్న ప్రభుత్వ తీరు అగమ్య గోచరంగా ఉందని చెప్పటంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.



**అడుగు ముందుకు పడటం లేదు**
**ఇంటూరి దావీదు,**
**జేమ్స్‌పేట(గుడ్లవల్లేరు మండలం)**

మా ఊరి రోడ్డు నుంచి గుడ్లవల్లేరు ప్రధాన రోడ్డులో వెళ్దామంటే అడుగు ముందుకు పడటం లేదు. అన్నీ మోకాలు లోతు గోతులు, గతుకులే. ఎన్ని సార్లు అధికా రులకు విన్నవించినా...పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఇప్పటికైనా మా రోడ్డుకు పనులు నిర్వహించకపోతే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

**మాటలే...చేతలేవి?**
**బలుసు జితేంద్ర, వైసిపి గుడ్లవల్లేరు మండల పోలింగ్ స్టేషన్ల కన్వీనర్**



మండలంలోని ఏ రోడ్ల పనుల విషయంలో హామీలు ప్రజాప్రతినిధులు ఇస్తున్నా అందుకనుగుణంగా పనులు జరగడం లేదు. కేవలం మాటలకే పరిమితవుతుండడంతో వాహనదారులు ఇబ్బందులుపడుతున్నారు. వెంటనే రోడ్లు బాగుచేసి ప్రాణాలు కాపాడాలి.

## ఉద్యోగ విరమణ సభ

**ప్రజాశక్తి మొవ్వ:** పంచాయతీరాజ్ శాఖలో అంచె లంచెలుగా ఎదిగి డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహిస్తూ గత నెల 30న పదవీ విరమణ చేసిన మొవ్వ మండల డిప్యూటీ ఎంపీడీవో (ఈఓపిఆర్డి) ఎం ఎస్ కె పరమాత్మ హిమశ్రీ దంపతులకు శుక్రవారం అభినందన సభ నిర్వహించారు. మొవ్వ శ్రీ మండవ జానకి రామయ్య సులోచన క్షేత్రయ్య కళ్యాణ మండపంలో ఎంపీపీ కొండేటి ఇందిర అధ్యక్షతన జరిగిన పదవీ విరమణ అభినందన సభలో ముఖ్యఅతిథిగా ఉయ్యూరు డివిజన్ డి ఎల్ పిఓ డి సంపత్ కుమారి పాల్గొని కృష్ణ పరమాత్మ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి సుహాసిని, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, తహసిల్దార్ కే మస్తాన్, ఇన్చార్జి ఈ వో పి ఆర్ డి ఈడే వీర హనుమాన్ గౌడ్, పెనమలూరు మండల డిప్యూటీ ఎంపీడీవో బొమ్మసాని శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు జీటీవీ రమణ, కార్యదర్శులు కళ్ళేపల్లి వెంకట సోమేశ్వరరావు



## పాతఎడ్లలంకలో అధికారుల పర్యటన

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** జిల్లా కలెక్టర్ డి బాలాజీ ఆదేశాల మేరకు అవనిగడ్డ మండలం పాత ఎడ్ల లంకలో గ్రామస్తులు పడుతున్న సమస్యలు పరిష్కరించేందుకు, పలువురు అధికారులతో కలసి శుక్రవారం హౌసింగ్ అధికారులు గ్రామంలో పర్యటించారు. హౌసింగ్ పీడీ పోతరాజు వరద ప్రభావంతో పడిపోయిన నివాసాలు, కోతకు గురవుతున్న ప్రాంతాన్ని పరిశీలించి గ్రామస్తులు శాశ్వత పనులవాసానికి తీసుకోవలసిన చర్యల పట్ల ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఇల్లు కోల్పోయిన వారికి నది అంచున ఉన్న మరి కొంతమందికి సురక్షిత ప్రాంతంలో నివేశ న స్థలాలకు మంజూరు చేసేందుకు తగిన ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అందుకు అవసరమైన స్థలాన్ని సేకరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఇంతకుముందు గ్రామంలో కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ బుజ్జి బాబు, ఏఈ కార్తికేయ, ఆర్ ఐ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



ఉయ్యూరు మండలంలో వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

## బోధనేతర పనుల బహిష్కరణ

**ప్రజాశక్తి-ఉయ్యూరు :** మితిమీరిన బోధనేతర కార్యక్రమాల వల్ల సమయం భరించకపోతుందని ఉపాధ్యాయులకు కూడా బోధనాశక్తి తగ్గుతుందని పలు దఫాలుగా ప్రభుత్వానికి విజ్ఞాపన చేసినా పట్టించు కోవడంలేదని పోరుబాటలో భాగంగా శుక్రవారం నుండి బోధనేతర విద్యా శక్తి కార్యక్రమం బహిష్కరిస్తూ రాష్ట్ర ఫ్యాప్టో సంఘం పిలుపుమేరకు, ఉయ్యూరుమండల విద్యాశాఖ అధికారికి విజ్ఞాపనపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య కష్ణా జిల్లా శాఖ సెక్రెటరీ జనరల్ కే. రాజేంద్రప్రసాద్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ లంకేష్ ,పివి రమణ, సుగుణాకర రావు, మురళీమోహన్, శ్రీధర్ రెడ్డి , కేసాని శ్రీనివాసరావు, ఆదం షఫీ, నాగరాజు మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** ఫ్యాప్టో పిలుపు మేరకు పాఠశాలలలో బోధనేతర పనులు, విద్యా శక్తి కార్య క్రమాలను బహిష్కరిస్తున్నామని తోట్లవల్లూరు మండలం ఉపాధ్యాయులు శుక్రవారం ఎంఈఓ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎమ్. విజయశ్రీ, కార్యదర్శి ఎస్ కె రియాజ్ బాషా, ఎస్టియు జిల్లా అధ్యక్షులు పి ఇమ్మనియేలు, జిల్లా కౌన్సిలర్ ఎన్. అజయ్ కుమార్ ఎ పి సి ఎస్ ఏ కార్యదర్శి నాంచారయ్య, శ్రీనివాస, ఏ పి టి ఎఫ్ అధ్యక్షులు జె.ఝాన్సీ రాణి, ప్రధాన కార్యదర్శి డిలీషత్ బేగం, బిటి ఏ జిల్లా కార్యదర్శి వి. సాంబశివరావు. పాల్గొన్నారు.



తోట్లవల్లూరు మండలంలో వినతిపత్రం అందిస్తున్న దృశ్యం



## స్వీట్ షాపు ప్రారంభం

**ప్రజాశక్తి-పామర్రు :** స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో నూతనంగా ఆధునీకరించబడిన స్వీట్ షాపును పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ప్రారంభించారు. కాగా జనసేన పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ కు చెందిన ఈ స్వీట్ షాపు గత నెలలో జరిగిన అగ్ని ప్రమాదం కారణంగా పూర్తిగా దగ్ధమైంది. మరమ్మత్తుల అనంతరం నూతన హంగులతో మరల ప్రారంభించారు. కష్ణా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరు పల్లి గణేష్, పామర్రు మార్కెట్ యార్డ్ చైర్మన్ శోభన్ బాబు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు గొట్టిపాటి లక్ష్మీ దాస్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళల హక్కుల కోసం పోరాటం : ఐద్వా

**ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ :** మహిళల చేత రాత్రిపూట కూడా నైట్ షిఫ్టులు చేయించే విధంగా కూటమి ప్రభుత్వం జీవో తీసుకురావడాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు పోలన రజిని తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మచిలీపట్నం టౌన్ హాల్ వెనక బుట్టాయిపేట జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో ఐద్వా కష్ణా జిల్లా ఏడవ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ అనంతపురంలో ఈనెల 13, 14, 15 తేదీలలో జరగనున్న ఐద్వా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేసి స్థానిక సంస్థల అభివద్ధిలో మహిళలకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐద్వా జెండా ఆవిష్కరించారు. మచిలీపట్నం టౌన్ కమిటీ అధ్యక్షురాలు చిరువోలు విజయలక్ష్మి, మచిలీపట్నం టౌన్ సహాయ కార్యదర్శి పరస లక్ష్మి, ప్రధాన కార్యదర్శి కొడాలి సుజాత, కమిటీ సభ్యులు బూర భవాని, మద్రపు పద్మావతి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షురాలు చుక్కాకుల బుల్లెమ్మ, ఉపాధ్యక్షురాలు సీరంశెట్టి విజయ పాల్గొన్నారు.

## కెయులో ముగిసిన క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనలు

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** కృష్ణా యూనివర్సిటీలో వరసగా రెండో రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నాటక ప్రదర్శనలతో మొదలయ్యాయి. ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రిన్సిపల్ డా ఆర్ విజయ కుమారి సమన్వయకర్తగా వ్యవహరించారు. వర్సిటీలోని మూడు క్యాంపస్ కళాశాలల విద్యార్థులు విడివిడిగా ఫ్లాష్ మాబ్ పేరుతో కోలాహలంగా పెద్ద ఎత్తున గ్రూపు డాన్సుల పోటీలు నిర్వహించగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య కే రాంజీ దీన్ని ప్రారంభించి విద్యార్థుల తో కలసి కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం జరిగిన ముగింపు వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె రాంజీ మాట్లాడుతూ రానున్న డిసెంబర్ నెలలో వర్సిటీలో ప్రతి ఏటా ఆనవాయితీగా జరిగే కష్ణా తరంగాలు కార్యక్రమాన్ని భారీ ఎత్తున వర్సిటీలోనే నిర్వహిస్తామని, ఈ కార్యక్రమం ఒక సన్నాహకంగా ఉపయోగపడుతుందన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆంధ్ర యూనివర్సిటీ రెక్టార్ పులిపాటి కింగ్ మాట్లాడుతూ ఇదే కృష్ణా యూనివర్సిటీలో ఇదివరలో రిజిస్ట్రార్ గా పనిచేసిన జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. అప్పటికన్నా ఇప్పుడు వర్సిటీ అన్ని విధాల మెరుగు గా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. మరో ప్రత్యేక అతిథిగా ఇండియన్ బిజినెస్ స్కూల్ నుండి విచ్చేసిన ఆచార్య వందిత్ పామూరు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు తరచూ జరగడం వలన విద్యార్థుల మానసిక బలం రెట్టింపు అవుతుందన్నారు.



అనంతరం రెండు రోజులుగా జరిగిన క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా ఆర్ విజయ కుమారి, సహాయ ఆచార్యులు ఆర్. దుర్గాప్రసాద్, ఇంజనీరింగ్ కళాశాల డీన్ ఆచార్య వై కె సుందర కష్ణ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాంబాబు పాల్గొన్నారు.

## సహకార సంఘాల అభివృద్ధే కెడిసిసి బ్యాంకు లక్ష్యం : నెట్టెం రఘురాం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రైతు, సహకార సంఘం, ఎంఎస్‌ఎంఈ రంగాల సమగ్ర అభివృద్ధే కెడిసిసి బ్యాంకు ప్రధాన లక్ష్యమనిమాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ అధ్యక్షులు నెట్టెం రఘురాం తెలిపారు. కృష్ణా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (కెడిసిసి) జగ్గయ్యపేట బ్రాంచ్ పరిధిలోని సొసైటీలు, బ్యాంకు సిబ్బంది, ఇన్‌ఛార్జ్‌లతో ఆయన శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి సొసైటీని ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్ది, రైతుల అవసరాలకు తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం గోపాలకృష్ణ లార్జ్ సైజ్ కోఆపరేటివ్ సొసైటీ, కృష్ణ పార్మర్ సొసైటీలను సందర్శించి అక్కడి కార్యకలాపాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ బజార్ ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో కొత్త వెంకటేశ్వర స్వామి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న జిఎస్‌టి ఎగ్జిబిషన్ – ఎలక్ట్రానిక్ మేళా, స్మార్ట్ బజార్‌ను నందిగామ ఆర్డీవో బాలకృష్ణతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వివిధ స్టాల్స్‌ను వారు సందర్శించారు.

## ఘనంగా కాన్షీరాం వర్ధంతి

ప్రజాశక్తి-కంచికచర్ల : బిఎస్‌పి వ్యవస్థాపకులు కాన్షీరాం వర్ధంతిని బిఎస్‌పి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో కాన్షీరాం చిత్ర పటానికి ఎంపిటిసి బర్రె ఉదయ్ కిరణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళితుల అభ్యున్నతి కాన్షీరాం చేసిన కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గారపాటి వంశీ, బడుగు కోటి తదితరులు పాల్గొన్నారు.

## బాలుడిని కాపాడిన స్థానికులు



ప్రజాశక్తి-గంపలగూడెం: కట్టలేరులో మునిగిపోతున్న బాలుడిని స్థానికులు కాపాడి ఒడ్డుకు చేర్చిన సంఘటన గంపలగూడెంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం 3 గంటల సమయంలో పన్నెండేళ్ల బాలుడు కట్టలేరు వంతెన మీద నుండి వినగడప వైపు నుండి గంపలగూడెంకు నడుచుకుంటూ వస్తుండగా ప్రమాదకరంగా ఉన్న రాళ్లపై నుండి జారీ నీటిలో పడిపోయాడు. స్థానికులు గమనించి కొట్టుకుపోతున్న బాలుడిని రక్షించి ఒడ్డుకు చేర్చారు. దీంతో బాలుడు ప్రాణాలతో బయటపడ్డాడు. పాలకులు స్పందించి కట్టలేరుపై తాత్కాలిక రహదారికి సరైన చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## క్రమ శిక్షణతో విద్యనభ్యసించాలి



ప్రజాశక్తి – రెడ్డిగూడెం : విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా, క్రమశిక్షణతో విద్యను అభ్యసించడం వలన మంచి ఫలితాలు సాధించవచ్చని లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వివిఎస్ ఆంజనేయులు తెలి పారు. మండల పరిధిలోని రంగాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాలలో విస్సన్నపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్, టెన్త్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సందర్భంగా ఫాస్టెస్ట్ గవర్నర్ లైన్ ఎ కోటిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తబిత, లైన్స్ క్లబ్ ఆఫ్ విసన్నపేట అధ్యక్షురాలు రాయల అరుణకుమారి, లైన్ క్లబ్ సభ్యులు టి జగన్ మోహన్ రెడ్డి, డాకరపు శ్రీనివాసరావు. సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఉదయశ్రీ పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నీటి కుంటలు

### • సేద తీరుతున్న పశువులు, కుక్కలు



ప్రజాశక్తి – తిరువూరు : ఈ చిత్రం ఏ మారుమూల గ్రామంలోనిది కాదండోయ్... సాక్ష్యాత్తూ నియోజకవర్గ కేంద్రమైన తిరువూరు తహశీల్దార్ కార్యాలయ ఆవరణలోనిది. అదేనండి ప్రతి సోమవారం ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదిక (గత ప్రభుత్వంలో స్పందన) నిర్వహించే తహశీల్దార్ కార్యాలయం అన్న మాట. సమస్యల పరిష్కారం కోసం నిత్యం అర్జీలు తీసుకుని వచ్చే ప్రజలే కాకుండా కలెక్టర్ నుండి డివిజన్ స్థాయి అధికారుల వరకు ఈ కార్యాలయానికి తరచూ వస్తుంటారు. అటు వంటి తహశీల్దార్ కార్యాలయ ఆవరణం అంతా గోతులు ఏర్పడి చిన్నపాటి నీటికుంటలను తలపిస్తూ పశువులు, కుక్కలకు సేద తీర్చుకునే ఆవాసంగా మారింది. పాదచారులు, ద్విచక్ర వాహనదారుల సైతం గోతుల్లో పడి గాయాలపాలవుతున్నారు. తహశీల్దార్ కార్యాలయం పక్కనే ఉప ఖజానా కార్యాలయం, పోలీస్ స్టేషన్, మండల పరిషత్ కార్యాలయాలు ఉన్నాయి. పోలీస్ స్టేషన్ దగ్గర నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు నిత్యం ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఇటువైపునుండే కోర్టుకు, ప్రభుత్వ ఆసుపత్రికి, పాఠశాలలకు, వ్యాపారాలకు నిత్యం ప్రజలు రాకపోకలు కొనసాగిస్తుంటారు. ప్రజలు సంగతి అలా ఉంచితే విధులకు హాజరయ్యే అధికారులకు పెద్ద పెద్ద గోతులు ఉన్నాయనే విషయం తెలియదేమో అని ప్రజలు ఆశ్చర్యపోతున్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-మైలవరం : లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో శనివారం వాసన్ కంటి ఆసుపత్రి విజయవాడ వారిచే స్థానిక వెంకటేశ్వర స్వామి గుడి ప్రాంగణంలో ఉచిత కంటి శిబిరం నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం వారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుందన్నారు. అనుభవజ్ఞులైన డాక్టర్ల పర్యవేక్షణలో అన్ని రకాల కంటి సమస్యలు పరీక్షించడం జరుగుతుందన్నారు. శుక్లాలు, పొరలు గుర్తించిన వారికి ఎన్టీఆర్ వైద్య సేవ నందు ఉచితంగా ఆపరేషన్ చేయబడునని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భవిత సెంటర్‌లో అన్నదానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని సీతారాంపురంలో ఉన్న ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల పాఠశాల భవిత కేంద్రంలో విద్యార్థులకు శుక్రవారం దుర్గాపురం శ్రీ బ్రాహ్మణ ఎల్లమ్మ తల్లి దేవస్థానం నిర్వాహకురాలు, అమ్మవారి ఉపాసకురాలు నాగలక్ష్మి ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహించారు. విద్యార్థులకు స్వీట్లు, మధ్యాహ్న భోజనాన్ని నాగలక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు ఉదయలక్ష్మి, జానకి, ఏపీ ఎంపీ నియోజకవర్గ అధ్యక్షుడు కేవీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా రేషన్ బియ్యం అక్రమ రవాణా



రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన ఆటో

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలం జయంతి కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా సాగిన రేషన్ బియ్యం దందా కూటమి ప్రభుత్వంలోనూ యథావిధిగానే సాగుతుండడం విశేషం. అధికార పార్టీ నాయకుల ప్రమేయంతోనే ఈ దందా కొనసాగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలంలోని పరిటాల సమీపంలో ఒక రైస్ మిల్లుపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దాడి చేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేశారు. ఒకటి రెండుసార్లు ఆకస్మిక తనిఖీలు చేశారేగానీ రేషన్ మాఫియాను అదుపు చేయలేకపోయారు. ప్రభుత్వ అధికారులు ముడుపులు తీసుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిసింది. పోలీస్, రెవెన్యూ, అధికార పార్టీకి చెందిన నేతల సహకారంతో ఈ బియ్యం అక్రమ రవాణా సాగుతోంది. ఇప్పటికే అనేకసార్లు రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. శుక్రవారంనాడు ఆటోలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారన్న విషయం తెలుసుకొని మీడియా ప్రతినిధులు అల్లూరు గ్రామ సమీపంలో ఆటోను నిలుపుదల చేసి ఫొటోలు సేకరించారు. దీన్ని గమనించిన రేషన్ మాఫియా సభ్యులు విలేకరుల వద్ద ఉన్న సెల్ ఫోన్‌ను లాక్కొని పగలగొట్టి దౌర్జన్యాన్ని పాల్పడ్డారు. బియ్యం దందాను అడ్డుకోవాల్సిన అధికారులు మొక్కుబడిగా కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో బియ్యం మాఫియా యథేచ్ఛగా అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం దృష్టి సారించి రేషన్ బియ్యం అక్రమ రవాణాన్ని అడ్డుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## సైన్స్ సంబరాలను జయప్రదం చేయాలి : జెవివి



ప్రజాశక్తి-నందిగామ : విద్యార్థులలో శాస్త్రీయ దక్పథం పెంపొందించే విధంగా ఉండే చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయాలని జనవిజ్ఞాన వేదిక ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ గంగాధర్ కోరారు. శుక్రవారం నందిగామ యుటిఎఫ్ కార్యాలయంలో జెవివి నాయకులతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం నందిగామ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా పి రామారావు, అధ్యక్షులుగా మహేశ్వర వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా బి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ మధుబాబు, కోశాధికారిగా జె గంగరాజు, సమతా కన్వీనర్‌గా సిహెచ్ లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## సూపర్ జిఎస్‌టిపై ర్యాలీ

ప్రజాశక్తి-గంపలగూడెం: కేంద్ర ప్రభుత్వం ఇటీవల జిఎస్‌టిలో తెచ్చిన పెను మార్పులను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని గంపలగూడెం తహసిల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి, ఎంపీడీవో టి.సరస్వతి కోరారు. స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో సూపర్ జిఎస్‌టి– సూపర్ సేవింగ్‌పై అవగాహన కల్పించారు. ముందుగా మండలంలో ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భార్గవి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-మైలవరం : రిమండలంలోని చంద్రాల, వెల్వడం విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలలో మరమ్మత్తుల దష్ట్యా విద్యుత్ సరఫరాను నిలిపివేయటం జరుగుతుందని గణపవరం విద్యుత్ సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ సిహెచ్ రామ మోహన్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని కాబట్టి ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ సమీకృత బాలికల వసతి గృహంలో ఆర్కె మెడిన్ లేబొరేటరీస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి మంచి చదువులు నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోజగ్గయ్యపేట ఎల్ఎస్‌సిఎస్ చైర్మన్ ధూళిపాళ్ల లక్ష్మణరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకష్ణ, 29వ వార్డు కౌన్సిలర్ కంచేటి గీతారాణి, వేదాద్రి సర్పంచ్ గుడారు పేరయ్య, బాయ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పివి నాగేశ్వరరావు, ఆర్.కే. మెడిన్ లేబరేటరీస్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వరల్డ్ మెంటల్ హెల్త్ డేను పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు హాజరై రోగులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. కోర్టుల ద్వారా న్యాయ సేవలు ఏ విధంగా పొందాలో సూచించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మెట్టెల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు, హాస్పటల్ సూపరడెంట్ హరికష్ణ, డాక్టర్స్ హరీష్, డాక్టర్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## పింఛన్ ఇప్పించండి మహాప్రభో



ప్రజాశక్తి-నందిగామ : ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం చందాపురం గ్రామా నికి చెందిన పెద్దేటి భాగ్యం ఆనాధ. భర్త వెంకటేశ్వర్లు దీర్ఘకాలిక వ్యాధితో చని పోయారు. భర్త ద్వారా భాగ్యం కూడా వ్యాధి బారినపడ్డాను. మందులు వాడుతున్నా రోగం తగ్గటం లేదు. శరీరంలో శక్తి తగ్గిపోవడంతో కూలీ పనులు కూడా వెళ్లలేకపోతున్నారు. సొంత ఇళ్లుగానీ, సెంటు స్థలం గానీ లేదు. ఈ పరిస్థితుల్లో తాను బతకడానికి, రోగం నుండి బయటపడటానికి ప్రభుత్వం అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పింఛన్ ఇప్పించాలని వేడుకుంటున్నారు.

# విద్యాభివృద్ధితోనే బాలికల ప్రగతి

- పలుచోట్ల ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

**ప్రజాశక్తి-ఉయ్యూరు :** అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని ఉయ్యూరు జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు మండలంలోని ఆకునూరు ప్రభుత్వ పాఠశాలతో పాటు కాటూరు, ముదునూరు, కలువపాముల జిల్లా పరిషత్తు పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ కృష్ణాజిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎన్ రాణి పాల్గొని పలు అంశాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. బాలికలు నేటి సమాజంలో నాణ్యమైన విద్యను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ముందుగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ,పాటల పోటీలు నిర్వహించారు. కంకిపాడు సిడిపిఓ బేబీ సుకన్య, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వీర రాఘవమ్మ, బేబీ సరోజినీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీ నాగేశ్వరరావు పాల్గొన్నారు .**ప్రజాశక్తి-ఉంగుటూరు** : ఉషా రామా ఇంజినీరింగ్ కళాశాలలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్-ఎస్) యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం పొట్టిపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చిన్నారులతో వివిధ రకాల చర్చలు, క్విజ్ పోటీలు, పాటలు మరియు ప్రేరణాత్మక ఆటలను నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. వి. శ్రీహరి బాబు, పొట్టిపాడు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : బాలికలు చదువులోనూ ఆటల్లోనూ బాలురతో పాటు సమానంగా రాణిస్తున్నారని అయిన పూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలరావు అన్నారు. శుక్రవారం పమిడిముక్కల మండలంలోని అయినపూరు, పమిడిముక్కల, తాడంకి, హనుమంతపురం తదితర పాఠశాలలో అంతర్జాతీయ బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, జీకే పోటీలు నిర్వహించారు. అంగన్వాడి సూపర్వైజర్ ఉష, అనిత, కార్యకర్తలు పాల్గొన్నారు.




ఉంగుటూరు మండలంలో...



పమిడిముక్కల మండలంలో...



## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

**ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) :** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గన్నవరంలోని 'స్పందన మానసిక వికాస కేంద్రం'లో మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యతపై శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ శివశంకర్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం అవసరాన్ని నొక్కి చెప్పారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ మానసిక వికలాంగుల కోసం చేస్తున్న సేవలు, ప్రత్యేకించి విద్య, ఉపాధి రంగంలో వారు సాధించిన విజయాలను అభినందించారు. మానసిక దివ్యాంగుల పట్ల సమాజంలో అవగాహన పెంచాలని, వారి అభివద్ధికి అన్ని వర్గాల వారి సహకారం అవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పందన మానసిక హెల్పింగ్ హాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ సెక్రెటరీ రజిత వెంకట్, విజయలక్ష్మి, మున్నీ, నాగమణి, ప్రదీప్, రాజేష్, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నియామకపత్రాలు అందజేత

**ప్రజాశక్తి-పామర్రు :** మెగా డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులకు పామర్రు టౌన్ ప్రగతి కాలేజీలో నిర్వహించిన రెసిడెన్షియల్ ఇండక్షన్ ట్రైనింగ్ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడకుదిటి ఈశ్వర రావు పాల్గొని నూతన ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాసంస్థల అధిపతి పూర్ణ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా డ్రగ్స్ విని యోగం వలన దుష్పరిణామాలు, సైబర్ నేరాలు పోక్సో చట్టం గురించి డీఎస్సీలో ఎంపికై శిక్షణ పొందుతున్న నూతన ఉపాధ్యాయులు అవగాహన నిర్వహించారు. అవగాహన చేసుకున్న విషయాలను విద్యార్థులకు చిన్ననాటి నుండి అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుభాకర్, డిఇఓ రామారావు, ఈగల్ టీం సబ్ ఇన్స్పెక్టర్ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ఆర్థిక చేయూత

**ప్రజాశక్తి-పామర్రు :** మనం వనం ఫౌండేషన్ డైరెక్టర్ పెనుమాల శ్రీనివాసరావు(పిఎస్ఆర్) విశాల హృదయాన్ని చాటుకున్నారు. ఆర్థికంగా వెనుకబడిన పామర్రు యన్టిఆర్ కాలనీకి చెందిన ప్రతిభావంతురాలైన విద్యార్థి డాక్టర్ కావాలనే కలను నిజం చేసేందుకు నీట్ కోచింగ్ ఫీజు కోసం లక్ష రూపాయల చెక్కును ఆకాష్ విద్యా సంస్థకు అందించారు. విద్యారంగంలో ఆయన అందిస్తున్న ఈ ప్రోత్సాహం ఎందరో యువత భవిష్యత్తుకు వెలుగు నిస్తుందని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** ఈనెల 11వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఈఈ శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. కవుతరం సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని గుడ్లవల్లేరు మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులందరు గమనించి సహకరించాలని కోరారు. **ఉంగుటూరు - (గన్నవరం)** : విద్యుత్ లైన్ల మరమ్మతు పనుల కోసం గన్నవరం సెక్షన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏపీ సిపిడిసిఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి. హరిబాబు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. గన్నవరం ఏరియాలో మర్లపాలెం, చిన్న అవుటపల్లి, దుర్గాపురం, ఎయిర్పోర్ట్ సిటీ, స్లేట్ స్కూల్, గొల్లనపల్లి,బిబి గూడెం ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

## చంద్రబాబుకు అభినందనలు

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పాలనలో 15 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి తరపున సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు శుక్రవారం. అవనిగడ్డలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన నాయకుడుగా చంద్రబాబు నాయుడు దేశ రాజకీయాలలో సుస్థిరమైన స్థానాన్ని సొంతం చేసుకున్నారని ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా పరిపాలన సాగిస్తున్నందునే నకిలీ మద్యం తయారీదారులను గుర్తించి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.



వైద్యులను సన్మానిస్తున్న మండలి బుద్ధప్రసాదు

## ఆయుర్వేద వైద్యులకు సన్మానం

**ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి చంద్ర హాస్పిటల్ వైద్యులు కంఠమరాజు చంద్రశేఖరరావుని అవనిగడ్డ నియోజవర్గ శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. నాగాయలంక మండలం బావదేవరపల్లి గ్రామంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు దీవి గోపాలాచార్యులు విగ్రహావిష్కరణ కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చల్లపల్లి ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, ఆయుర్వేద ఎండి చంద్ర హాస్పిటల్ అధినేత కంఠమరాజు చంద్రశేఖర రావు దంపతులు పాల్గొనగా, మండలి బుద్ధప్రసాద్ దుశ్శాలువాలతో సత్కరించారు.

## సంక్షేమం, అభివృద్ధిపై విస్తృత ప్రచారం

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలలోకి విస్తృతంగా ప్రచారం చేయాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు తెలిపారు. శుక్రవారం సాయంత్రం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో మండల పార్టీ సమావేశం నిర్వహించారు. పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చిట్టిబాబు మాట్లాడుతూ పార్టీని మండల స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించాలంటే అంత కలిసికట్టుగా పని చేయాలని కోరారు. పార్టీ అధిష్టానం ఆదేశాలను పాటిస్తూ కూటమి ఐక్యతకు ఎక్కడ ఇబ్బంది కలక్కుండా ఐక్యంగా కృషి చేయాలన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

తాజాగా కరకట్టు దగ్గర నుండి ఆశ్చర్యపాలెం వరకు రహదారి నిర్మాణానికి కషిచేసిన బుద్ధ ప్రసాదును ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విశ్వనాథపల్లి పాప, డిసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, మండల ఎస్సీ సెల్ నాయకులు లింగం బాబురావు, రాష్ట్ర రైతు విభాగం నాయకులు పుల్లగోరు రాజేంద్రరావు, అవనిగడ్డ పిఎసిఎస్ అధ్యక్షులు మాదివాడ రత్నారావు, కొత్తపేట పిఎసిఎస్ అధ్యక్షులు ఎలవర్తి చిన్న, మెగా వత్తు గోపి పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర ఆలయంలో పూజలు

**ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక మెయిన్ రోడ్‌లో ఉన్న శ్రీ విగ్నేశ్వరస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం శ్రీ స్వామివారి ఆలయ ఆవరణలో వేద పండితులచే శ్రీ లక్ష్మి గణ పతి హెూమం నిర్వహిం చారు. ఈ హెూమం పూజలో వందమంది దంపతుల జంటలు పీటలపై కూర్చుని పూజలో పాల్గొన్నారు. దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ శాయన రాజేష్, దేవస్థానం ఈఓ యార్లగడ్డ శ్రీనివాసరావు(వాసు), ఆలయ కమిటీ సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గాభవాని, గణపతి శాస్త్రి, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యంపై కిశోర బాలికలకు అవగాహన

**ప్రజాశక్తి-పామర్రు :** అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండల పరిధిలో పలు గ్రామాలలో కిషోరి బాలికలకు అవగాహన కార్యక్రమాలు జరిగాయి. అడ్డాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదేవిధంగా జమీ గొల్వేపల్లి హై స్కూల్లోను, అంగన్వాడి కేంద్రం 3లోను,పెదమద్దాలి అంగన్వాడి కేంద్రం 6లో కిషోరి బాలికలకు అవగాహన సదస్సులు జరిగాయి. బాలికగా నాలోనే మార్పు అనే అంశంపై విద్యార్థినిలతో మాట్లాడించారు. ఈ కార్యక్రమాలలో బాల్య వివాహాలు, వ్యక్తిగత పరిశుభ్రత,లింగ వివక్షత, కిషోర్ బాలికల ఆరోగ్యం, విద్య హక్కులు,బాలికల అక్రమ రవాణా తదితర అంశాల గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్.విజయ కుమారి విద్యార్థులకు ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల సిబ్బంది అంగనవాడి టీచర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** మండలంలోని పెనమకూరు, తోట్లవల్లూరు 16 గ్రామాలలో కిషోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్ కే నాగమల్లేశ్వరి పాల్గొని ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఉత్తీర్ణులైన బాలికలకు బహుమతులను అందజేశారు.**ప్రజాశక్తి-కంకిపాడు** : కంకిపాడు ఐసిడిఎస్ పరిధిలోని యనమలకుదురు గ్రామంలో కిశోరి బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వమించారు. బాలికల ఆరోగ్యం, విద్య, వారి హక్కులు, బాల్య వివాహాలు, లింగ వివక్ష, భ్రూణ హత్యలు, వాటికి సంబంధించిన చట్టాల గురించి అవగాహన కల్పించారు. అలాగే ప్రతి కిషోరి బాలిక ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తూ చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సులోచన రాణి, అంగన్వాడీ కార్యకర్తలు, కిషోరి బాలికలు పాల్గొన్నారు



తోట్లవల్లూరు మండలంలో...



కంకిపాడు మండలంలో...

# గ్రామీణ హస్తకళాకారులకు చేయూత

- నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎంఎం బెహ్రా



స్టాల్ ఇన్ మాల్‌ను ప్రారంభిస్తున్న బెహ్రా

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామీణ హస్తకళాకారులు తయారు చేసిన ఉత్పత్తులకు సరైన మార్కెట్ సౌకర్యం కల్పించి ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలనే లక్ష్యంతో ప్రైవేటు షాపింగ్ మాల్స్‌లోనూ స్టాల్ ఇన్ మాల్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (డిజిఎం) ఎంఎం బెహ్రా అన్నారు. నాబార్డ్ ఆర్థిక సహాయంతో నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పీవీపీ మాల్‌లో ఏర్పాటు చేసిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శనను శుక్రవారం నాబార్డ్ నాబార్డ్ డీజీఎం ఎంఎం బెహ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామీణ హస్తకళాకారులు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించి, వారి జీవన ప్రమాణాలు పెంచడంతోపాటు కళాత్మక సంపదను భావితరాలకు అందజేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన చేనేత వస్త్రాలు, జ్యూట్ బ్యాగులు, కలంకారి వస్త్రాలు, కొండపల్లి బొమ్మలు, ముత్యాల దండలు వంటి ప్రదర్శన, అమ్మకాలు వినియోగదారులను ఎంతగానో ఆకట్టుకోవడంతో మంచి సత్ఫలితాలనిచ్చాయన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శన జనవరి 9 వరకు ఉంటుందని.. మన రాష్ట్రంతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ తదితర రాష్ట్రాల నుంచి కూడా కళాకారులు తమ ఉత్పత్తులను అందుబాటులో ఉంచుతారన్నారు. పివిపి మాల్‌లో ఏర్పాటు చేసిన స్టాల్ ఇన్ మాల్ ప్రదర్శనను తిలకించి స్వయం సహాయక బృందాల మహిళల ఆర్థిక పురోగతికి చేస్తున్న ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. నేస్తం సంస్థ సిఇఒ వి.సురేష్ మాట్లాడుతూ నాబార్డ్ సహకారంతో విశాఖపట్నం, విజయవాడ పట్టణాలలో స్టాల్ ఇన్ మాల్స్ ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ అసిస్టెంట్ మేనేజర్ కల్లేష్, నేస్తం స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, గ్రామీణ హస్తకళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

**ప్రజాశక్తి-వత్సవాయి :** విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 110 మంది పదో తరగతి విద్యార్థులకు, గణిత ఉపాధ్యాయులు కాకాని శ్రీనివాస్ రావు , వెంకట్ రెడ్డి, పులి శ్రీనివాసరావులు సమకూర్చిన స్టడీ మెటీరియల్‌ను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మార్కపుడి బాబురావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనితశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు గగనశ్రీ ఎంపిక




**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం:** డిసెంబర్‌లో ఒరిస్సాలో జరగనున్న జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడానికి తమ కళాశాల విద్యార్థిని కోలపనేని గగనశ్రీ చౌదరి ఎంపికైనట్లు జాకీర్ హుస్సేన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జాఫర్ సాధిక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 4 నుండి 7 వరకు అనంతపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్ బాల, బాలికల బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో రెండు బంగారు పతకాలు సాధించి కృష్ణా జిల్లాకు గర్వకారణంగా నిలిచిందన్నారు. అసాధారణ ప్రతిభ, దఢ సంకల్పాన్ని ప్రదర్శిస్తూ, గగన సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో స్వర్ణం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ నజీఫ్ పాషా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మస్తాన్ వలి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నాగుల మీరా, తదితరులు అభినందించారు.



## మంటినీటి సమస్యను పరిష్కరించాలి సిపిఎం ఫ్లోర్‌లీడర్ బి.సత్య బాబు

**ప్రజాశక్తి - విజయవాడ సిటీ :** ప్రజా సమస్యల పరిశీలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 46వ డివిజన్ కొండ ప్రాంతంలో సిపిఎం ఫ్లోర్ లీడర్ బి.సత్య బాబు పర్యటించారు. 46వ డివిజన్ భీమవరంపేట కొండ ప్రాంతంలో నిర్మించిన వాటర్ ట్యాంక్ పనులు అసంపూర్తిగా మిగిలిన నేపథ్యంలో కొండ ప్రాంత ప్రజలు తాగు నీటికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నగరంలో జరిగిన వివిధ అభివృద్ధి పనులకు విజయవాడ నగరపాలక సంస్థ కాంట్రాక్టర్లకు రూ.250 కోట్ల బిల్లులు చెల్లించకపోవడం వల్ల జరగాల్సిన పలు అభివద్ధి పనులు ఎక్కడక్కడ పడకేసయాన్ని తెలిపారు. రిజర్వాయర్ ముఖ్యమైన పనులు పూర్తయినా లోపల ఫ్లోరింగు చేయాలని, వెనక భాగంలో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టి రిజర్వాయర్ రక్షణకు తోడ్పడాలన్నారు. రిజర్వాయర్ పై భాగంలో వాటర్ పైప్ లైన్లు ఏర్పాటు చేసి కొండ ప్రాంత ప్రజలందరికీ మంచినీరు నిరంతరం అందించే విధంగా పంపింగ్ బూస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ పర్యటనలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పీవీ నారాయణ నగర్ కమిటీ సభ్యులు ఎండి మస్తాన్ , నాయకులు జి బాల దుర్గారావు, ఎన్ గుర్రప్ప, వెంకటరమణ, చిన్ని తేజ పాల్గొన్నారు.

## 19 కిలోల గంజాయి స్వాధీనం

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం:** గుడివాడ నుండి విజయవాడ వరకు ప్రయాణిస్తున్న పూరీ తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్, విజయవాడ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఈగల్ టీమ్ తనిఖీలు చేపట్టి గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పూరీ తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయిని రవాణా చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు 19 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో కర్నూలుకు చెందిన షేక్ వాజిద్, చెన్నమల్లై శివ వెంకి , ఒడిశాకు చెందిన రితేష్ నాయక్, రాజిత్ కుమార్ సింగ్ ఉన్నారు.

## నేడు దుర్గగుడి ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

**ప్రజాశక్తి- విజయవాడ సిటీ:** రాష్ట్రంలో రెండో అతి పెద్ద దేవాలయమైన దుర్గగుడికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం శనివారం జరగనుంది. మల్లికార్జున మహా మండపం లోని ఏడో అంతస్తు సాంస్కృతిక ప్రదర్శన వేదిక వద్ద దుర్గగుడి నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవం నిర్వహించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం దుర్గగుడి ట్రస్ట్ బోర్డుకు 17 మంది సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా వెలగపూడి శంకర్ బాబు, మూర్తి రామబ్రహ్మం, ఎక్స్ అఫీషియో సభ్యునిగా దుర్గగుడి ప్రధాన అర్చకుడు లింగంబొట్ల దుర్గాప్రసాద్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్‌గా బొర్రా రాధాకష్ణ (గాంధీ) నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రమాణ స్వీకారానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, ప్రముఖులు హాజరు కానున్నారు.

## రెండు లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలి

- అధికారులకు జెసి ఇలక్కియ ఆదేశం

**ప్రజాశక్తి-విజయవాడ**

ఈ ఖరీఫ్‌లో రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లతో జిల్లా జాయింట్ కలెక్టర్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్, జిల్లా పౌర సరఫరాల అధికారి, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లను బ్యాంక్ గ్యారంటీలు అక్టోబర్ 15వ తేదీలోపు సమర్పించాలని, మూమెంట్ ఆర్డర్ ప్రకారం ఖాళీ గన్నీ బస్తాలను కొనుగోలు కేంద్రాలకు పంపిణీ చేయాలని ఆదేశించారు. అలాగే, ధాన్యం ట్రక్కులను చేరిన 24 గంటల్లో ఎఫ్ఐఎఫ్ఒ పద్ధతిలో అన్‌లోడ్ చేసి, ప్యాడీ ప్రోక్యూర్‌మెంట్ పోర్టల్‌లో వెంటనే ట్రక్ షీట్లు అక్‌నాలెడ్జ్ చేయాలని సూచించారు.జిల్లాలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.



అధికారులతో మాట్లాడుతున్న జెసి

## సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలి



**ప్రజాశక్తి-విజయవాడ :** ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో తీసుకోవలసిన చర్యలపై వివిధ శాఖల అధికారులతో విజయవాడ డివిజన్ సబ్ కలెక్టర్ కావూరి చైతన్య శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గత రబీ సీజనులో జరిగిన పొరపాట్లు, ఎదుర్కొన్న సమస్యలను ప్రస్తావించి అటువంటి సమస్యలు పునరావృత్తం కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపుతూ రైతులతో ముందస్తుగా మండల పరిధిలో ఒక సమావేశం ఏర్పాటు చేసి వారికి ప్రభుత్వ నిబంధనలు, సదుపాయాలు, ఆదేశాలు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం ట్రక్కులను చేరిన 24 గంటల్లో ఎఫ్ఐఎఫ్ఒ పద్ధతిలో అన్‌లోడ్ చేసి, ప్యాడీ ప్రోక్యూర్‌మెంట్ పోర్టల్‌లో వెంటనే ట్రక్ షీట్లు అక్‌నాలెడ్జ్ చేయాలని సూచించారు. జిల్లాలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలని లక్ష్యంగా ఉందని, తమ తమ విధులను అత్యంత శ్రద్ధతో నిర్వహించాలని తెలిపారు.

## మహిళల సమస్యల పరిష్కారానికి ఆన్‌లైన్ పోర్టల్

- మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ




**ప్రజాశక్తి - విజయవాడ సిటీ :** బాలికలు, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడినా, సోషల్ మీడియాలో తప్పుగా పోస్ట్ చేసినా కఠిన చర్యలు తప్పవని ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ హెచ్చరించారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురష్కరించుకుని యూజీసీ ఉమెన్స్ స్టీడీ సెంటర్, ఏపీ మహిళా కమిషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ వన్‌టౌన్‌లోని కేబీఎన్ కళాశాలలో స్పాట్ లైట్ సెషన్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపాటి శైలజ మాట్లాడుతూ చిన్నారులు, బాలికలు, మహిళలు స్వేచ్ఛగా, సంతోషంగా జీవించే హక్కు కలిగి ఉన్నారని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. బాలికలు, మహిళలు చదువుకునే సమయంలో, ఉద్యోగ విధుల్లో ఉన్నసమయంలో ఎటువంటి భయం లేకుండా జీవితం కొనసాగించేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. పని ప్రదేశంలో అఘాయిత్యాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, బాలికలు స్వయంగా తమ కార్యాలయానికి రాలేని పరిస్థితులు ఉండటం, మరోక సందర్భంలో తమ వివరాల గోప్యత వంటి విషయాలను గుర్తించి ఆన్‌లైన్ పోర్టల్ ను సిద్ధం చేస్తున్నామన్నారు. సదరు పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేస్తే ఆ ఫిర్యాదు స్టేటస్ కూడా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చన్నారు. కురుపాం ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కేబీఎన్ కళాశాల ఉపాధ్యాయ, అధ్యాపక బృందం రాయపాటి శైలజను శాలువాలతో సత్కరించి మెమోంటో అందజేశారు. కార్యక్రమంలో కళాశాల బాలికలు పాల్గొన్నారు.